క్లుప్తంగా

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పిడుగురాళ్ల: ప్రజలందరూ దీపావళి పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని గురజాల ఎమ్మెల్యే కాసు మహేషరెడ్డి శనివారం తెలిపారు. ప్రజల జీవితాల్లో వెలుగు నిండాలని, ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పండుగను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా ప్రజలు ప్రమాదాలు అవకాశం లేకుండా తగు జాగ్రత్తలను పాటించి దీపావళి టపాసులను కాల్చుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

గురజాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కేవలం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి అన్నారు. మండల పరిధిలోని చర్లగుడిపాడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కొమ్మినేని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనార్టీల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, సీనియర్ నాయకుడు కావూరి అంజిబాబు, బత్తుల ప్రసాద్, పోట్ల సత్యనారాయణ, పల్లెగుంత గ్రామంలో సర్పంచి వంకాయలపాటి మల్లయ్య, అంబాపురంలో పాశం హనిమిరెడ్డి పాల్గొన్నారు.

నేడు శిడిమాను ఉత్సవం

గురజాల: పట్టణంలోని ముత్యాలమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శిడిమాను ఉత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. మూడు రోజులుగా ఉత్సవాల్లో భాగంగా బియ్యం కొలపులు, గ్రామోత్సవం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

పురుగుల మందు తాగి కౌలు రైతు మృతి

పెదకూరపాడు: పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి చెందిన ఘటన శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పెదకూరపాడు ఎస్ఐ వెంకట్రావు తెలిపిన వివరాలు... పెదకూరపాడు గ్రామానికి చెందిన బెల్లంకొండ రమేష్(40)కు ఉన్న 75 సెంట్ల భూమితో పాటు కౌలు చేస్తుంటాడు. ఈ ఖరీఫ్‌కు నాలుగు ఎకరాలు మిరప, ఎనిమిది ఎకరాలు పత్తి కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. రెండేళ్లగా వ్యవసాయంలో ఆశించిన మేరకు దిగుబడులు రాకపోవడంతో రూ.15 లక్షల వరకు అప్పు చేశాడు. ఈ నెల 9వ తేదీన సాయంత్రం ఇంటిలో ఎవ్వరు లేని సమయంలో గడ్డి మందు తాగాడు. నోటి నుంచి నురగరావడంతో గమనించిన కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు వెంటనే స్థానికంగా ప్రథమ చికిత్స అందించి మంగళగిరిలోని ఎన్ఆర్ఐకు తరలించారు. చికిత్స పొందుతూ ఈ తెల్లవారుజామున రమేష్ మృతి చెందాడు. భార్య రాధా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుడికి దీప్తి, తేజ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

19, 26, డిసెంబరు 3, 10 తేదీల్లో

నరసరావుపేట: కార్తిక మాసం పర్వదినాలలో డిపో నుంచి రాష్ట్రంలోని శైవక్షేత్రాలైన పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి శనివారం పేర్కొన్నారు. పంచారామాలైన సామర్లకోట కొమారరామం, ద్రాక్షారామం భీమారామం, పాలకొల్లు క్షీరారామం, భీమవరం సోమారామం, అమరావతి అమరారామంలకు ఆదివారం రాత్రి 9గంటలకు బయలుదేరి సోమవారం ఐదు క్షేత్రాలను దర్శించుకొని తిరిగి డిపోకు ఒకేరోజులో చేరుకునే విధంగా బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సులు ఈనెల 19, 26, డిసెంబరు 3, 10 తేదీల్లో డిపో నుంచి బయలుదేరతాయన్నారు. .కావున ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భక్తులను కోరారు. అల్ట్రా డీలక్స్ బస్సు టిక్కెట్ ధర ఒక్కొక్కరికి రూ.1300లుగా నిర్ణయించమైందన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ల 7382896041. 7382896038, 99592 25428లను సంప్రదించాలని కోరారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

సత్తెనపల్లి: పట్టణానికి ఎడ్యుకేట్ ది సొసైటీ సంస్థ 12వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు షేక్ అన్సారీ తన మిత్రులు, ఈటీఎస్ సైనికులతో కలసి పట్టణంలోని ఆదరణ వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు అన్సారీ మాట్లాడుతూ వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు అందచేయడం జరుగుతుందన్నారు.

సీఎం వైఎస్ జగన్ సభను విజయవంతం చేద్దాం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ప్రభుత్వ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పక్కన పిన్నెల్లి వెంకటరామిరెడ్డి

కారెంపూడి: వరికెపూడిశల కల సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 15వ తేదీ రానున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం కారెంపూడిలో పార్టీ నాయకులతో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సాగర్ ప్రాజెక్టు పక్కనే ఉన్నా పల్నాడు ప్రజలు దశాబ్దాలుగా తాగు, సాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు ప్రజల ఇబ్బందులు గమనించి వరికెపూడిశల లిఫ్టును ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. ఎంతో కాలంగా పల్నాటి ప్రజలు ఎదురు చూస్తున్న వరికెపూడిశల కలను సాకారం చేయనున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపేందుకు ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి తరలిరావాలని పీఆర్కే పిలుపునిచ్చారు. గత పాలకులు చాలా సార్లు ప్రాజెక్టు నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో లబ్ధి కోసం వాగ్దానాలు చేసి శిలాఫలకాలకే పరిమితమయ్యారని చెప్పారు. పర్యావరణ, అటవీశాఖ అనుమతులు లేకుండానే శంకుస్థాపన శిలాఫలకాలు వేశారన్నారు. కాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చారంటే తప్పేదేలేదని పేర్కొన్నారు. పల్నాడు ప్రజలకు ఇచ్చిన మాట కోసం పల్నాటి ప్రజల కలను సాకారం చేస్తున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు వచ్చాక నిధులు కేటాయించిన తర్వాతే లిఫ్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి ముఖ్యమంత్రి వస్తున్నట్లు చెప్పారు. గత చంద్రబాబు నాయుడు పాలనలో వరుస కరువులతో పల్నాడు ప్రజలు పడిన ఇబ్బందులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆనాడు మాచర్ల వచ్చి ప్రత్యక్షంగా చూశారని, మాచర్లలో కరువు ధర్నా కూడా నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. పల్నాడు ప్రజల కలను సాకారం చేయడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలకడానికి పల్నాటి ప్రజలు విశేషంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు కొంగర సుబ్రహ్మణ్యం, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు షేక్ షఫీ, పార్టీ పట్టణ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అక్బర్, మండల యూత్ అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్, మండల కార్యదర్శి పాతూరి రామిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, మాజీ ఎంపీపీ పంగులూరి చినవెంకటనరసయ్య, పార్టీ నాయకులు మందాళ్ల అంజిరెడ్డి, కరాలపాటి సుబ్బారావు, పంగులూరి రామకృష్ణయ్య, రమావతు తేజానాయక్, గాడిపర్తి పూర్ణయ్య, అల్లు వెంకటేశ్వరరెడ్డి, అంతరగడ్డ ఏసోబు, కొమెర పిచ్చెయ్య, బత్తిన వెంకయ్య పాల్గొన్నారు.

పల్నాటి అభిమానాన్ని చాటుదాం..

రెంటచింతల: పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టుగా పేరు పొందిన వరికపూడిశల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు ఈ నెల 15న మాచర్లకు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పల్నాటి ప్రజల అభిమానాన్ని చూపెడదామని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నేతలతో సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్టు వలన పల్నాడులో సుమారు 2 లక్షల ఎకరాలకు ఒక్క మాచర్ల ప్రాంతంలోనే అదనంగా 30 వేల హెక్టార్లకు సాగునీటితో పాటు ఈ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చవచ్చన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పల్నాటి ప్రజలకు కానుకగా ఇవ్వనున్నట్లు తెలిపారు. సీఎం జగన్‌కు మాచర్ల నియోజకవర్గం ఎప్పుడూ అండగా ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. నాలుగున్నర సంవత్సరాల పాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాల్గొనే శంకుస్థాపన, సభ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమలో పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి, పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ శౌంతిరెడ్డి నర్సిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పార్టీ మండల అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మాచర్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 15వ తేదీ రానున్న దృష్ట్యా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా మెప్మా కార్యాలయ అధికారి వెంకటనారాయణ, బాలూనాయక్, ప్రత్యేకాధికారి గబ్రూనాయక్, వివిధ శాఖాధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతులు, ప్రజలు, వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం సీఎం వైఎస్ జగన్ విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళాలని వారు కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, ఎంపీడీఓ సరోజనీదేవి, ఈఓపీఆర్డీ కోటేశ్వరరావు, మెప్మా ప్రాజెక్టు మేనేజర్ సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి ఎదగాలి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కొండారెడ్డి

మాచర్ల: ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి ఎదగాలని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, న్యూటన్స్ ఇంజినీరింగ్ కాలేజి అధినేత జున్నా శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే పురస్కరించుకొని నరిశెట్టి కల్యాణ మండపంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితికి చేరాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, లయన్స్ గవర్నర్ అడ్వైజర్ చందూరు వెంకటేశ్వర్లు, రోటరీ క్లబ్ సభ్యులు పఠాన్ నాగూర్‌వలిల పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభకు తరలిన నాయకులు

పిడుగురాళ్ల: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభకు పిడుగురాళ్ల పట్టణం నుంచి మాదిగ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, మాదిగ నాయవకులు కొమ్ము ముక్కంటి మాట్లాడుతూ ఎస్సీ వర్గకరణ కోసం పాటుపడుతున్న మందా కృష్ణ మాదిగ కృషి ఎనలేనిదన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ వెంటనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. తరలి వెళ్లిన వారిలో కుక్కమూడి సుందరం, మంద రవి, మంద జాషువా,పసుపులేటి ఆనంద్, కొత్రా సాగర్బాబు, జొన్నలగడ్డ దేవదాసు, బి.హరీష్, చల్లగుండ్ల స్వామి పాల్గొన్నారు.

వైఎస్సార్ కంటి వెలుగు వృద్ధులకు వరం

ఎంపీపీ దాసరి చౌడేశ్వరి



వృద్ధురాలికి కళ్లజోడు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, డాక్టర్ నర్రా కృష్ణారెడ్డి

రెంటచింతల: రాష్ట్రంలోని పేద వృద్ధులందరికీ ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న వైఎస్సార్ కంటి వెలుగు ఒక వరమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన మూడో విడత వైఎస్సార్ కంటి వెలుగు పథకం భాగంగా శనివారం కళ్లజోళ్ల పంపిణీ చేశారు. కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ దేశంలోనే వైద్యానికి భరోసా కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ కంటివెలుగు పథకం ద్వారా రాష్ట్రంలో 60 ఏళ్ల దాటిన అవ్వాతాతలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు అవసరమైతే శస్త్ర చికిత్సలు చేసి మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కంటి వెలుగు పథకం ఐదు దశల్లో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మొదటి రెండు దశల్లో విద్యార్థులకు అమలుచేసి 3, 4, 5 దశల్లో కమ్యూనిటీ బేస్ ఆధారంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల్లో కంటి లోపం ఉన్నవారిని గుర్తించి వారందరికీ ఆధునిక వైద్యపరీక్షలు, అవసరమైతే శస్త్ర చికిత్సలు, మందులు, కళ్ల జోళ్లు ఉచితంగా అందజేస్తారన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు మండలంలోని 1,476 మంది వృద్ధులైన అవ్వాతాతలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేసి కళ్లజోళ్లను, మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పీఎం ఓఓ నర్సింహారావు, సీహెచ్ఓ పూజల నాగేశ్వర రావు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో ఆశాజనకంగా ఖరీఫ్

- అత్యధికంగా 35.2మి.మీ. వర్షపాతం నమోదు
- 19 వేల ఎకరాలకు పైగా పంట సాగు



రేమిడిచర్లలో సాగుచేసిన మిరప పంట

బొల్లాపల్లి: ప్రస్తుతం కురుస్తున్న వర్షం పంటలకు ఆశాజనకంగా ఉంది. ఈ వర్షంతో రైతులు కొంత ఊరట చెందారు. గత రెండ్రోజుల నుంచి ఒక మోస్తారు నుంచి భారీ వర్షం కురవడంతో మండలంలో పలు గ్రామాల్లో నీటి కుంటలు జలకళలు సంతరించుకున్నాయి. కొన్ని గ్రామాల్లో వాగులు ప్రవహించాయి. దీంతో రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు కురిసిన వర్షపాతం నమోదులో ప్రస్తుతం 35.2 మి.మీ. అత్యధిక వర్షపాతం నమోదైంది. గత కొంతకాలంగా మండలంలో వర్షాభావంతో భూగర్భజలాలు అడుగంటడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన ఖరీఫ్ పంట సాగు చేసిన రైతులు పంట దిగుబడికి ఆశాజనకంగా ఉందని అంటున్నారు. మండలంలో ఇప్పటి వరకు ఖరీఫ్ సీజన్‌లో 85 శాతం వివిధ పంటలు సాగు చేశారు. మొత్తం 25 వేల ఎకరాలు ఉండగా, 19 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయి. అత్యధికంగా 14 వేల ఎకరాల్లో మిరప పంట, 1600 ఎకరాల్లో పత్తి, 950 ఎకరాలకుపైగా పొగాకు తదితర పంటలతో పాటు రబీలో 2వేల ఎకరాల శనగ, 600 ఎకరాలకు పైగా మినుము సాగు చేపట్టారని, ఈ మేరకు మండల వ్యవసాయ అధికారి ఎ. అంకారావు తెలిపారు. కురుస్తున్న వర్షం వలన మెట్ట పంటలకు ఎంతో మేలు చేకూరింది. ఈ వర్షంతో కొంత మేరకు భూగర్భజలాలు నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. మండలంలో రేమిడిచర్ల, గుమ్మనంపాడు, గండిగనుమల, మేళ్ళవాగు, రావులాపురం, మన్నేపల్లితండా తదితర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షంతో కుంటల్లో నీరు చేరుకున్నాయి. దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీశైలానికి నూతన బస్సు సర్వీసు ప్రారంభం



నూతన సర్వీసును ప్రారంభిస్తున్న స్థానిక ఆర్టీసీ డీఎం కోటేశ్వరరావు నాయక్

వినుకొండ(నూజెండ్ల): గ్రామీణ ప్రాంతాల మీదుగా వినుకొండ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును, సద్వి నియోగం చేసుకోవాలని ఆర్టీసీ డీఎం కోటేశ్వరరావు నాయక్, ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో వైఎస్సార్ సీపీ ఓసీ యూత్ అధ్యక్షులు వెంకటరెడ్డిపల్లి గోవిందరెడ్డితో కలసి నూతన సర్వీసును ప్రారంభించారు. ఈ సర్వీసు 6 గంటలకు వినుకొండ నుంచి వెల్లటూరు, వెంకటరెడ్డిపల్లి, రాచకొండ, పుల్లలచెరువు, యర్రగొండపాలెం, కుంట, దోర్నాల మీదుగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి 12 గంటలకు చేరుకుంటుందన్నారు. మరలా మధ్యాహ్నం శ్రీశైలం నుంచి 12.45కు బయలుదేరి రాత్రి 7 గంటలకు వినుకొండకు చేరుకుంటుందన్నారు. ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని, ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో అన్న సుబ్బారావు, పులిపాటి రామారావు, రెడ్డి నగేష్, చింత ఆదిరెడ్డి, గ్రంధిశిల హనుమంతరావు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న వారందరికి ఓటు హక్కు కల్పించాలి


నియోజకవర్గ ఎన్నికల అధికారి కందుల శ్రీరాములు



సదస్సులో మాట్లాడుతున్న కందుల శ్రీరాములు

శావల్యాపురం: ఎన్నికల కమిషనర్ ఆదేశాలు మేరకు 18 సంవత్సరాల నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఈఆర్వో) కందుల శ్రీరాములు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో శ్రీరాములు మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయతీలో 34 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో బీఎల్‌వోలు పిర్యాదులకు తావు లేకుండా పారదర్శకంగా తమ విధులు నిర్వహించాలన్నారు. నూతన ఓట్లు చేర్పులు, మార్పులు, తొలగింపులపై వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో విచారణ చేసి పార్టీలకు అతీతంగా తగిన ఆధారాలు అందజేసిన అర్జీదారులకు సత్వరమే న్యాయం చేయాలన్నారు.బీఎల్‌వోలకు క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. డిసెంబరు 9వ తేదీలోగా మార్పులు చేర్పులు తొలగింపులు తదితరవన్నీ నూతన ఓటర్ల జాబితా ముసాయిదాలో పరిష్కారించాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దారు షేక్ జాన్‌సైదులు, డిప్యూటీ తహసీల్దార్లు వేముల వెంకట నాగరాజు, పేరు సోముల నాసరయ్య, ఏఎస్‌వో చెన్నయ్య లు పాల్గొన్నారు.

ఘనంగా మాసశివరాత్రి వేడుకలు



నకరికల్లు: మండలంలోని నర్సింగపాడులోని అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరాలయం, గంగా అన్నపూర్ణా సమేత మరకతలింగా చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో మాస శివరాత్రి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆశ్వీజమాసం మాసశివరాత్రి పురస్కరించుకొని ఆయా ఆలయాల అర్చకులు కొమ్మవరపు పవన్‌కుమార్‌శర్మ, పమిడిమర్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశేషపూజలు చేశారు. తొలుత స్వామివారికి విశేష ద్రవ్యములతో అభిషేకాలు చేశారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

మాదల(ముప్పాళ్ల): మండలంలోని మాదల గ్రామంలోని మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో అయ్యప్ప మాలధారులకు శనివారం అన్నదానం చేశారు. మొత్తం 41 రోజుల పాటు మాల ధరించిన దీక్షా స్వాములకు అందరికీ సద్ది కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో మువ్వా శ్రీరాములు, గోగుల అంజిబాబు, కామేపల్లి సాంబశివరావు, కొనగల రామారావు, ఎస్.కె.మస్తాన్‌వలి పాల్గొన్నారు.



కావలెను
గురజాల పారా బాయిల్డ్ రైస్ మిల్ నందు అనుభవం గల అకౌంటెంట్స్ మరియు లోడింగ్ గుమాస్తాలు కావలెను.
Cell: 63005 40090





यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India

అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏ.పి.-520001.
Email: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్/ కార్పోరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడకు బదిలాయించబడినది.
అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం ద్వారా ది.29-11-2023 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది, రిజర్వుధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఇ-వేలం తేది మరియు సమయం : 29-11-2023 ఉ॥12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు
ధరావత్తు దాఖలుకు చివరి తేది : ఇ-వేలం ప్రారంభాన లేదా ఆలోపు

ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్, తరపున మేనేజింగ్ పార్టనర్ మరియు హామీదారు : శ్రీ శౌంటినేని వెంకటేశ్వరరావు, సర్వే నెం.665/1బి, 668/1, అద్దంకి - నార్కట్‌పల్లి ఇంటర్‌స్టేట్ హైవే ప్రక్కన, కామేపల్లి (గ్రామం), పిడుగురాళ్ళ (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీ శౌంటినేని వెంకటేశ్వరరావు (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : పేరయ్య, డి.నెం.7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3) శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు (పార్టనర్), తండ్రి : పేరయ్య, డి.నెం.7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 4) శ్రీ శౌంటినేని సతీష్ చౌదరి (పార్టనర్), తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం.7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 5) శ్రీమతి శౌంటినేని లక్ష్మి (పార్టనర్), భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం.7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 6) శ్రీమతి గుడె రాజేశ్వరి (పార్టనర్), భర్త : సాంబశివరావు, డి.నెం.7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 7) శ్రీమతి యార్లగడ్డ శ్రీదేవి (పార్టనర్), భర్త : యార్లగడ్డ అనీల్ కుమార్, డి.నెం.7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 8) శ్రీ రావి జితేంద్ర దత్ (పార్టనర్), తండ్రి : రావి భగత్ దత్, డి.నెం.11-3-53, కైలాష్ భవన్ రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 9) రావి భగత్ దత్, తండ్రి : ఆర్. హైమారావు, డి.నెం.11-3-53, కైలాష్ భవన్ రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 10) శ్రీ యార్లగడ్డ అనీల్ కుమార్, తండ్రి : దశరథరామయ్య, డి.నెం.7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 11) శ్రీమతి చింతలపూడి మంగమ్మ, భర్త : పూర్ణచంద్రరావు, డి.నెం.7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 12) మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్, సర్వే నెం.788/1, 817/1, 812-2, 816/1, జానపాడు (గ్రామం), పిడుగురాళ్ళ (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 13) మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్, సర్వే నెం.787, బియస్ఎల్ మైక్రో వేవ్ సిస్టమ్ ఎదురు, పిడుగురాళ్ళ, కారంపూడి రోడ్డు, జానపాడు (గ్రామం), పిడుగురాళ్ళ (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

బకాయి మొత్తం : 1) మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ వారి బకాయిసొమ్ము ది.07-04-2021 నాటికి రూ.17,38,51,000/- (అక్షరాల పదిహేడు కోట్ల ముప్పైఎనిమిది లక్షల యాభైఒక్క వేల రూపాయలు మాత్రము), 2) వంశధార రైస్ ఇండస్ట్రీస్ వారి బకాయిసొమ్ము ది.02-09-2020 నాటికి రూ.6,15,23,000/- (అక్షరాల ఆరు కోట్ల పదిహేను లక్షల ఇరవైమూడు వేల రూపాయలు మాత్రము) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.1 : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, కామేపల్లి గ్రామం & పంచాయతి, నేషనల్ హైవే రోడ్డు, డి.నెంబర్లు. 665/1 & 668, సబ్ డివిజన్ డి.నెం.665/1బి వద్దగల వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీ యొక్క కర్మాగారము & యంత్రసామాగ్రికి చెందిన రూరల్ ఇండస్ట్రియల్ భూమి మరియు బిల్డింగ్ ఆస్తి.
రిజర్వుధర : రూ.1,76,99,000/- ధరావత్తు సొమ్ము : రూ.17,69,900/- బిడ్ పెంపుదల : రూ.1,76,990/-

ఆస్తి నెం.2 : ది.25-04-2012 నాటి దస్తావేజు నెం.3084/2012 ప్రకారం ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ, శ్రీ గంగా మహల్ థియేటర్, డి.నెం.416/ఎ, డోర్ నెం.7-301 నందు శ్రీ శౌంటినేని వెంకటేశ్వరరావు & చింతలపూడి పూర్ణచంద్రరావుల ఉమ్మడి పేర్లు గల 2072.83 చ॥గ॥ల విస్తీర్ణముగల సెమి అర్బన్ కమర్షియల్ భూమి మరియు అందులో నిర్మించిన బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : బెల్లంకొండ రమణమ్మ మరియు ఇతరులు 160 అ॥లు, దక్షిణం : 118.8 అ॥ల రోడ్డు, వెడల్పు 25 లింకులు; పడమర : ఇర్రి కృష్ణమూర్తి మరియు ఇతరుల ఇళ్ళు 158 అ॥లు, ఉత్తరం : 116 అ॥ల మునిసిపల్ బజారు. కొలతలు : 16.480281,79.892440.
రిజర్వుధర : రూ.5,43,65,000/- ధరావత్తు సొమ్ము : రూ.54,36,500/- బిడ్ పెంపుదల : రూ.5,43,650/-

ఆస్తి నెం.3 : డి.నెం.788/1, 817/1, 2-2, 816/1 (రైస్ మిల్ బిల్డింగ్ నిర్మాణం) నందు మొత్తం విస్తీర్ణము 3.91¼ సెంట్ల విస్తీర్ణములో పైన తెలిపిన ఎ.1.37 సెంట్ల విస్తీర్ణములోని మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్ మరియు ఎ.2.54¼ సెంట్ల విస్తీర్ణము శ్రీ యస్. వెంకటేశ్వరరావు & శ్రీ సిహెచ్. పూర్ణచంద్రరావులకు చెందిన ఇండస్ట్రియల్ భూమి మరియు అందులో నిర్మించిన బిల్డింగ్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : సాతులూరి సుదర్శనం యొక్క భూమి, దక్షిణం : యన్.యస్.పి. కాలువ; పడమర : శౌంటినేని వెంకటేశ్వరరావు యొక్క భూమి, ఉత్తరం : డొంక. ఎ.1.37 సెంట్లకు హద్దులు : తూర్పు : షేక్ బీల్లా పెద మస్తాన్ యొక్క భూమి, సాతులూరి సుదర్శనం యొక్క భూమి, దక్షిణం : యన్.యస్.పి. కాలువ; పడమర : శౌంటినేని వెంకటేశ్వరరావు యొక్క భూమి, ఉత్తరం : డొంక.
రిజర్వుధర : రూ.3,84,35,000/- ధరావత్తు సొమ్ము : రూ.38,43,500/- బిడ్ పెంపుదల : రూ.3,84,350/-

ఆస్తి నెం.4 : పిడుగురాళ్ళ యస్ఆర్ఓ. లోని ది.07-11-1998 నాటి దస్తావేజు నెం.4536/1998 ప్రకారం పిడుగురాళ్ళ-522413, జయలక్ష్మి థియేటర్ వెనుకవైపు, పాత అసెస్‌మెంట్ నెం.3318, ప్రస్తుతం అసెస్‌మెంట్ నెం.1132001847, రెవెన్యూ వార్డు నెం.7, డి.నెం.416/ఎ, డోర్ నెం.7-213/ఎ నందు మొత్తం 275.30 చ॥గ॥ల విస్తీర్ణముగల సెమి అర్బన్ రెసిడెన్షియల్ భూమి మరియు అందులోని బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : ఉద్దాత ఉమామహేశ్వరరావు యొక్క ఆస్తి; దక్షిణం : ఎ.గురువులు మరియు సిహెచ్ మల్లేశ్వరి యొక్క ఆస్తి; పడమర : వి.వెంకట సుబ్బారావు యొక్క ఆస్తి; ఉత్తరం : బజారు. కొలతలు : 16.480751,79.891842
రిజర్వుధర : రూ.70,21,000/- ధరావత్తు సొమ్ము : రూ.7,02,100/- బిడ్ పెంపుదల : రూ.70,210/-

ఆస్తి నెం.5 : పిడుగురాళ్ళ యస్ఆర్ఓ. లోని ది.03-04-2007 నాటి దస్తావేజు నెం.1317/2007 ప్రకారం గ్యాస్ ఆఫీస్ రోడ్, డి.నెం.7-294 నందు సిహెచ్. పూర్ణచంద్రరావు, సిహెచ్. మంగమ్మ, వై. శ్రీదేవి, జి. రాజేశ్వరిలకు చెందిన 428.74 (వాల్యువేషన్ ప్రకారం నికర విస్తీర్ణము 375.41 చ॥గ॥లు) విస్తీర్ణములో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ అంతస్తులు గల రెసిడెన్షియల్ ఇంటికి సంబంధించిన న్యాయసమ్మతంగా యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : 7 లింకుల వెడల్పుగల బజారు; దక్షిణం : రోడ్; పడమర : రావిపాటి వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి; ఉత్తరం : పొట్లా పద్మావతి యొక్క ఆస్తి. కొలతలు : 16.480523, 79.893472
రిజర్వుధర : రూ.1,18,92,000/- ధరావత్తు సొమ్ము : రూ.11,89,200/- బిడ్ పెంపుదల : రూ.1,18,920/-

ఆస్తి నెం.6 : బిల్డింగ్ డి.నెం.788/1, 817/1, 2-2, 816/1(రైస్ మిల్) లోని రూరల్ ఇండస్ట్రియల్ భూమి మరియు అందులోని బిల్డింగ్ గల ప్లాంట్ మరియు మిషనరీ (మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్‌కు చెందిన)కి సంబంధించిన ఆస్తి.
రిజర్వుధర : రూ.1,02,95,000/- ధరావత్తు సొమ్ము : రూ.10,29,500/- బిడ్ పెంపుదల : రూ.1,02,950/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత/ సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

ప్రదేశం : విజయవాడ, తేది : 10-11-2023
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ